

## శతక్కొట్టిన బ్రూక్.. విజయానికి చేరువలో ఇంగ్లండ్

సిరీస్ విజేతను నిర్ణయించే ఓవల్ టెస్టులో ఇంగ్లండ్విజయానికి చేరువైంది. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు సమిష్టిగా రాణించి ఆశలు రేపినా బౌలర్లు తేలిపోవడంతో.. నాలుగో రోజు ఆతిథ్య జట్టు బ్యాటర్లు వికెట్ ఇవ్వడం లేదు. యువ కెరటం హ్యారీ బ్రూక్ (111) సెంచరీతో చెలరేగగా, రన్ మెషీన్ జో రూట్ (98 నాటౌట్) అర్ధ శతకంతో టీమిండియా గెలుపు ఆశలపై నీళ్లు చల్లారు. భారత పేస్ దళాన్ని సమర్థంగా ఎదుర్కొన్న ఈ ద్వయం కొండంత లక్ష్యాన్ని చూస్తుండగానే కరిగించింది. అయితే.. టీకి ముందు బ్రూక్‌ను ఆకాశ్ దీప్ ఔట్ చేసి ఊరటనిచ్చాడు. కానీ, జాకబ్ బెథెల్(1) అండగా రూట్ జట్టును సిరీస్ విజేతగా నిలిపేందుకు గట్టిగానే పోరాడుతున్నాడు. టీ బ్రేక్ సమయానికి ఇంగ్లండ్ 317 రన్స్ కొట్టింది. మరో 57 రన్స్ కొడితే తొలిసారి నిర్వహిస్తున్న అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీని కైవసం చేసుకోనుంది.


నిజామాబాద్
సోమవారం
4.08.2025

సంపుటి : 15 సంచిక: 323
పేజీలు: 5 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక


### పేదల కడుపు నింపేందుకే

# సన్న బియ్యం





**చట్టం శంకరపట్నం :** గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ తో కలిసి ఆయన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టిందని ఆరోపించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలకు మేలు జరగాలనే తలంపుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పారు. అందులో భాగంగానే సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యంతో రీసైకిలింగ్ దందా జోరుగా సాగిందని, తినలేని పరిస్థితుల్లో కోళ్ల దాణా కింద దొడ్డు బియ్యం అమ్ముకున్న పరిస్థితులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపేలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని మంత్రి వివరించారు జిల్లా ఇన్చార్జ్ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ. గత ప్రభుత్వ హాయంలో రెండు కోట్ల 81 లక్ష మందికి దొడ్డు బియ్యం అందిస్తే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం ఎమ్మెల్యేలు దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టి నేడు మూడు కోట్ల 17 లక్షల మందికి సన్నబియ్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ హయంలో అర్హులైన పేదలకు, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించు కొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజ వాకేడి, తహసిల్దార్ కే సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, పార్టీ నాయకులు తిరుపతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# మోస్రా, చందూర్ మండలాలలో సముదాయ భవనాలను ప్రారంభించిన మంత్రి సీతక్క

**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం చందూర్, మోస్రా మండల సముదాయ భవనాలు, మోస్రా లో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై భవనాలను ప్రారంభించిన నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ ( సీతక్క ), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాదు పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి తో కలిసి కోటి 40 లక్షల రూపాయల తో నిర్మించబడ్డ మోస్రా మండల్ సముదాయ భవనం మరియు జనరల్ ఫంక్షన్ హాల్ చందూర్ మండల కేంద్రంలో కోటి 60 లక్షల రూపాయలతో నిర్మించబడ్డ గ్రామపంచాయతీ భవనము మండల సముదాయ భవనము మంత్రి అనసూయ సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు.

అనంతరం సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. పెట్రోల్ బంక్‌లు, మహిళా శక్తి క్యాంటీన్ల, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల బాధ్యత మహిళలకే అప్పజెప్పామన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతికి బాటలు వేసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీలేని రుణాలను అందిస్తోందని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ.26వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించామని వివరించారు. 60 ఏళ్ల వయస్సు దాటిన మహిళలకు స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే వారికి రూ.లక్ష వరకు వడ్డీ లేని రుణాలను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా సమీకృత భవన సముదాయాలు నిర్మించామన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు విస్తృతస్థాయిలో అమలవుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కులం లేదు మతం లేదు పార్టీ లేదు ప్రతి ఒక్కళ్ళకి నిధులు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. లబ్ధిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని వివరించారు. పోడు పట్టాలను అర్హులకు ఇచ్చామని మరికొందరు అర్హులు ఉన్నారని వారికి కూడా అందజేయాలని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఆడబిడ్డలకు ఇంద్రమ్మ ఇల్లు ఒక వరం లాంటిది మహిళా మణులు అందరికి కోటేశ్వర్లు చేయాలని సంకల్పంతో 26 వేల కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేశాం వడ్డీ లేని రుణాలు మన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇస్తున్నాం సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు చందూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అక్కడి గ్రామస్తులు సూచన మేరకు స్కూల్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ మరియు జిమ్ సానుకూలంగా స్పందించి త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు మరి పోడు భూముల పట్టాల విషయంలో అది కేంద్ర ప్రభుత్వము అధీనంలో ఉంది దాని గురించి చర్చించి మరియు ఫారెస్ట్ అధికారులకు సూచిస్తూ ఇప్పుడు ఉన్నదాంట్లో పంటలు వేసుకున్న రైతులకు పంట నష్టం చేయకుండా కొత్తగా భూమి చదువు చేస్తే చట్టపరమైన చర్య తీసుకోగలరు అని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు కుల్కర్ని సురేష్ బాబా, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొత్తిమీర కారు లక్ష్మణ్, మోస్రా చందూర్ జడ్పిటిసిలు భాస్కర్ రెడ్డి అంబర్ సింగ్,





మాజీ ఎంపీపీలు పిట్ల ఉమా శ్రీరాములు లావణ్య,రామ్ రెడ్డి, మాజీ రైతు కోఆర్డినేటర్ పిట్లా శ్రీరాములు, మాజీ సర్పంచులు కర్లం సాయి రెడ్డి, కర్మంగళి విమల లింగయ్య, నరేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు గుడిపల్లి గంగారెడ్డి, ప్యారం అశోక్ యాదవ్, సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ సాయ గౌడ్, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మోస్రా చందుర్ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశంలో చిక్కుకున్న రామగుండానికి చెందిన ముస్లిం మహిళా

- వ్యాళ్ల హరీష్ రెడ్డి చొరవతో కేటీఆర్ సహకారంతో ఇండియాకు వచ్చిన మహిళా
- కేటీఆర్, వాళ్ల హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత మహిళా



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గంలో ఉపాధి దొరకక బతుకుదెరువు కొరకు గల్ఫ్ దేశానికి వెళ్లిన రామగుండం నియోజకవర్గం గోదావరిఖనికి చెందిన ముస్లిం మహిళా అక్కడ చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పరాయి దేశాలలో చిక్కుకుని బాధపడుతున్న అనేక మందిని కాపాడి క్షేమంగా తీసుకొని వచ్చి ఇంటికి చేర్చినా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామన్న దృష్టికి ట్విట్టర్ ఎక్స్ ద్వారా తీసుకువెళ్ళి అమ్మాయినీ కాపాడటంలో విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డి సహాయం చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు ఇండియా కు వచ్చిరాగానే తెలంగాణ భవన్ కు చేరుకుని మాజీమంత్రి కేటీ రామన్న, మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీలను కలిసి ధన్యవాదాలు తెలిజేసినారు. అదే విధంగా సహాయం చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ జేశారు. బాధితురాలి వెంట మాజీ కో అప్షన్ మెంబర్ తస్నీం బాను జాహిద్ పాషా, విహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, యాకుబ్ తదితరులు వున్నారు.

# 968 టీఎంసీల నీటి వాటా ప్రాజెక్టుల నిర్మాణం

- రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం
- తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- 3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా
- పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు
- 3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి



**చట్టం రామగుండం :** గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించుకునేల ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హరకర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మూరు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణా శాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయపరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో 5 లో

# లిల్లీపుట్ నేత నాగురించి మాట్లాడుతారా..?

- మ్యాచ్ ఫిక్సింగ్ చేసే వారే.. నా వెనుక ప్రభుత్వం ఉంటే ఎలా ?
- తనపై కుట్ర చేస్తోంది బీఆర్ఎస్ బడా నాయకుడు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తనపై కుట్ర చేస్తోంది బీఆర్ఎస్క విత పెద్ద నాయకుడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల ఆరోపించారు. ఇంటి ఆడబిడ్డపై వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ సోదరులు మాట్లాడలేదని కవిత అన్నారు. నల్గొండ జిల్లాలో పార్టీ ఓటమికి కారణమైనా లిల్లీపుట్ నేత నాగురించి మాట్లాడుతారా..? కేసీఆర్ లేకుంటే ఆ లిల్లీపుట్ ఎవరు.? తాను కేసీఆర్ కు రాసిన లేఖ బయటకు లీక్ చేసిందేవరు.? బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఎందుకు మాట్లాడారో తనకు తెలియదన్నారు. మ్యాచ్ ఫిక్సింగ్ చేసే వారే.. నా వెనుక ప్రభుత్వం ఉందంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం, కోర్టు అనుమతి లేకుంటే ఇంటి నుంచే బీసీ రిజర్వేషన్ల కోసం దీక్ష చేస్తానని ప్రకటించారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఆరోగ్య యోగ కేంద్రాన్ని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని వినాయక నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.4 లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రంను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం మోదీ అధికారంలో వచ్చాక అంతర్జాతీయ స్థాయిలో యోగకు గుర్తింపు వచ్చిందని అన్నారు. "నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నా ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవొచ్చు అన్నారు. తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్య అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరుచుకోవాలని సూచించారు. ఇందూర్‌లో ప్రజలకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తూన్నా ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈ ఆరోగ్య యోగ కేంద్రం ద్వారా స్థానికులకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆరోగ్య సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిపుణులైన యోగ గురువుల నేతృత్వంలో ప్రతి రోజూ నిర్వహించనున్న ఈ శిక్షణలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, లింగం యోగ యోగ గురువులు రంజిత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన రెంజల్ మైనార్టీ విద్యార్థులు



**చట్టం, రెంజల్ :** జిల్లా అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినీలు సత్తా చాటారు. ఇటీవల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహించారు. అండర్ 18 విభాగంలో షాట్ పుట్ మరియు లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. లాంగ్ జంప్ లో మరో విద్యార్థి కాన్సియపతకాన్ని చేజిక్కించుకున్నారు. అండర్ 18 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకొని ఔరా అనిపించారు. రాష్ట్ర అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఇద్దరు విద్యార్థినీలు ఎంపిక అయినట్లు ఫిజికల్ డైరెక్టర్ భాగ్యశ్రీ, పిఈటి శ్యామల తెలిపారు. క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థినీలను ఆదివారం పాఠశాల ప్రిన్సిపాల్ హర్షియా నజామ్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించి మెమొంటోలను అందజేశారు.

## గ్రంథాలయాల సమయాల్లో మార్పు విద్యార్థులు, ఉద్యోగుల్లో అసంతృప్తి



**చట్టం, ఎల్లారెడ్డి :** తాజాగా గ్రంథాలయాల సమయాల్లో మార్పు చేయడంపై విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఏర్పాటు చేసిన కొత్త సమయాలు చాలా మందికి అనుకూలంగా లేవని వారు చెబుతున్నారు. పాత సమయాలైన ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకూ గ్రంథాలయాలు పనిచేయడంవల్ల విద్యార్థులు, ఉద్యోగులు తమ సమయానికి అనుగుణంగా పుస్తకాలు, పత్రికలు చదివే అవకాశం పొందేవారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలు, కార్యాలయాల సమయాల్లోనే గ్రంథాలయాలు తెరిచి ఉండటంతో ఉపయోగించలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని మునుపటి సమయాలను పునఃప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అదనంగా, నిరుద్యోగ యువతకు ప్రత్యేకంగా ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ గ్రంథాలయాలు తెరిచి ఉంచాలని, పబ్లిక్ హాలిడేస్ లో కూడా సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని వారు అధికారులను కోరుతున్నారు.

## పద్మశాలి సంఘం తర్ప 27 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక: అధ్యక్షులు గా పల్నాటి రఘు



**చట్టం నిజామాబాద్ :** నిజామాబాద్‌లోని దుబ్బ తర్ప 27 పద్మశాలి సంఘం ఆదివారం తమ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతూ, సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా తమ నాయకత్వాన్ని ఎంపిక చేసుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పల్నాటి రఘు ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా యేముల రాజేశ్వర్ కోశాధికారిగా శ్రీపతి నరేష్ బాధ్యతలు చేపట్టారు. సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా నక్క కృష్ణ, ఉపాధ్యక్షుడిగా గడ్డం నర్సింలు, సహాయ కార్యదర్శిగా ఉడుత శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఈ నాయకత్వం సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తుందని సంఘ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేములవాడలో 144 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ పట్టణంలోని ఎస్‌ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో 144 మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించ బస్ డిపో పక్కన నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంగణంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో పట్టాలు అందజేయగా, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంతింటి కల నెరవేరుతోంది. గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు వాడకమర్యాదగా ఉండగా, ఇప్పుడు మేము 144 మంది అర్హులకు వాటిని అందిస్తున్నాం" అని తెలిపారు. బస్ డిపో పక్కన నిర్మాణానికి 7.63 కోట్లు మంజూరైందని, ఇప్పటికే 2 కోట్లు ఖర్చవగా, మిగతా 5.63 కోట్లు వినియోగించి నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. మొత్తం 12 బ్లాకుల్లో G+2 విధానంలో 144 ఇండ్లు ఉన్నాయని వివరించారు. "గత పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వని ప్రభుత్వం తర్వాతి గా, ప్రస్తుతం మేము ఇస్తున్న ఇళ్లతో ప్రజల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. ఇది మా ప్రభుత్వానికి లభించిన ప్రజల ఆశీర్వాద ఫలితం," అని ఆయన పేర్కొన్నారు. ఇతర అభివృద్ధి పనుల విషయాల్లో మాట్లాడుతూ, 76 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి, 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం, 3 కోట్లతో భీమన్న ఆలయ అభివృద్ధి, మూలవాగుపై వంతెన, 47 కోట్లతో రోడ్డు విస్తరణ వంటి పలు కార్యక్రమాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. మురుగు నీరు మూలవాగులో కలవకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, మున్సిపల్ పరిధిలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. పట్టణంలో ఇంకా 2000 మందికి ఇండ్లు అవసరమన్న నివేదికల నేపథ్యంలో, సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అవసరమైన స్థలాలను కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వస్తువుల పంపకం




**చట్టం గంగారం:** గంగారం మండలం లో ఈరోజు రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సేవా సంస్థ వారు యూనిలీవర్ సంస్థ డొనేట్ చేసిన రేషన్ సామాగ్రి గంగారం పోలీసుల సహాయంతో చింతగూడెం కాటినాగారం మరియు బావురుగొండ గ్రామాలలో మొత్తం 450 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ పిల్లలకు ఆట వస్తువులు మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం గంగారం లో 9, 10 మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు సానిటరీ కిట్ మరియు ఆట వస్తువులను ఉచితంగా అందించడం జరిగింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ గా నిరుపేద ఏజెన్సీ ప్రజలకు ఉచితంగా రేషన్ అందించిన యూనిలీవర్ సంస్థకు మరియు బాధ్యతతో ప్రజలకు చేరువచేసిన రాబిన్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థకు గంగారం ఎస్సై రవికుమార్ మూడు గ్రామాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున కిరణ్, రమేష్, నవీన్, జయచంద్ర, చంద్రశేఖర్, మమత మరియు ఎస్ఐ రవికుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీ ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సిందే



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ పట్టణానికి చెందిన అర్జున్ ఇండియన్ ఆర్మీలో విధులను పూర్తి చేసుకుని తమ గ్రామానికి వచ్చిన అర్జున్ ఆర్మీ మ్యాన్ ఎనలేని దేశ సేవలందించినందుకు జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే అన్నారు ఈ సందర్భంగా మండల బి ఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి అయినను సన్మానించారు ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జుక్కల్ మండలానికి చెందిన అర్జున్ ఇండియన్ ఆర్మీలో ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండి దేశ రక్షణ కోసం గత 15 సంవత్సరాలుగా ఎనలేని సేవలు భారతదేశానికి అందించిన తన బాధ్యతలు పూర్తి చేసుకుని జుక్కల్ కు తిరిగి వచ్చినారని అన్నారు అర్జున్ కు మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు జుక్కల్ మాజీ సర్పంచ్ బొల్లి గంగాధర్ వాసరే రమేష్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జనహిత పాదయాత్ర ఖానాపూర్‌కు బయల్దేరిన ముధోల్ తాలుకా సేవదల్



**చట్టం, భైంసా :** రాష్ట్ర ప్రభుత్వ పతాకాల అమలు పరిశీలనలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో జరిగే జనహిత పాదయాత్రకు రానున్న రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టి పి సి సి ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ స్వాగతం పలకాడానికి ముధోల్ తాలుకా సేవదల్ యుత్ భైంసా నుండి బయల్దేరారు. ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చెయడానికి ముధోల్ తాలుకా మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లే నారాయణ రావు పటేల్ని కలిసి వారి ఆశీర్వాదం తీసుకుని ఈ కార్యకార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని సేవదళ్ ప్రెసిడెంటు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మారాం బ్లాక్ ప్రెసిడెంట్ బాసర, జడవ్ వెంకట్ రాం, అనిల్, హన్మంతరావు పటేల్ ఆత్మ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించండి



**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని కూడా నియంత్రించాలని బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ రాకేష్ కోరారు. అదేవిధంగా విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎంఈఓలు కూడా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు జరిపి, క్వాలిఫైడ్ టీచర్లు, పరిసరాల పరిశుభ్రత, నిబంధనల అమలు లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాధికారి డీఈఓ కు జహీరాబాద్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలపై కట్టడి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ ఉండాలని, యాజమాన్యాలు విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి ఎంత ఫీజు తీసుకుంటున్నారో పాఠశాల ముందే బోర్డు ద్వారా ప్రకటించాలన్ని, మరియు పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, షూలు అమ్మకాన్ని ఆపాలని, అదేవిధంగా వెంటిలేషన్ లేని గదులు, ఫైర్ సేఫ్టీలు లేని పాఠశాలలు, ఆట స్థలాలు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన అనుమతులను తిరిగి పరిశీలించి సర్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలపై నియమిత తనిఖీలు జరిపి, క్వాలిఫైడ్ టీచర్లను, పరిసరాల పరిశుభ్రత, నిబంధనలు అమలు లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలాని,లేని యెడల బిఆర్ఎస్వి నియోజకవర్గ తరుపున ప్రతి పాఠశాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాకేష్ హెచ్చరించారు. వ్యాప్తంగా విద్య హక్కుచట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు జరిపి, క్వాలిఫైడ్ టీచర్లు, పరిసరాల పరిశుభ్రత, నిబంధనల అమలు లేకపోతే తగిన చర్యలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ ఉండాలని, యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎంత ఫీజు తీసుకుంటున్నారో పాఠశాల ముందే బోర్డు ద్వారా ప్రక టించాలన్నారు. పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, షూలు అమ్మకాన్ని ఆపాలని, వెంటిలేషన్ లేని గదులు, ఫైర్ సేఫ్టీలు లేని పాఠశాలలు, ఆట స్థలాలు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన అనుమతులను తిరిగి పరిశీలించి సర్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలపై నియమిత తనిఖీలు జరిపి, క్వాలిఫైడ్ టీచర్లను, పరిసరాల పరిశుభ్రత, నిబంధనలు అమలు లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల బిఆర్ఎస్వి తరుపున ప్రతి పాఠశాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాకేష్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు బర్ల సాయమ్మ ఒడ్డెవెని జల మ్యాకల లక్ష్మి బత్తుల జల నిరటి అమృత అంత ఇంటికి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పక్క ఇల్లు కోసం గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యిందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి కాచారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లను ఆదివారం మండల నాయకులతో కలిసి సందర్శించి ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మర్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు మేధారి లక్ష్మి రాజన్న, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, గడ్డం జలంధర్ రెడ్డి, ముస్కెం జలంధర్ గౌడ్, మరిపెల్లి స్వామి గౌడ్, శ్రీపతి దామోదర్, వేముల లింబాద్రి, మునుగురి గణేష్, అంగడి ఆనంద్, దప్పు ప్రేమ్ సాగర్, దేశెట్టి గంగాధర్, బర్ల గంగాధర్, బడుగు పోచయ్య, బడుగు నర్సయ్య, పనుగంటి రాజేష్, బర్ల అనుదీప్, దేశెట్టి రాజేందర్, ఆర్మూర్ రాజేష్, మ్యాకల రాజు,మెండు ప్రవీణ్, వేములవాడ మధు, కాచారం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లలో ₹16 కోత? పోస్టల్ శాఖపై లబ్ధిదారుల ఆందోళన



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో ఆసరా పింఛన్ లబ్ధిదారులకు ప్రతి నెలా వచ్చే ₹2,016లో ₹16 కోత విధిస్తున్నారని పోస్టల్ శాఖ అధికారులపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మందికి పైగా పింఛన్ దారులు ఉన్నారని, వారికి ప్రతి నెలా కేవలం ₹2,000 మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన ₹16ను పోస్టల్ శాఖ వారే ఉంచుకుంటున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పింఛన్ల పంపిణీలో జరుగుతున్న ఈ అవకతవకలపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కన జిల్లాలో నెలకు కొన్ని లక్షల రూపాయలు, సంవత్సరానికి కోట్ల రూపాయలు పింఛన్ దారుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ₹2,016 మంజూరు చేస్తున్నప్పటికీ, తమకు మాత్రం తక్కువ మొత్తం అందడంపై పింఛన్ దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోస్టల్ శాఖ అధికారులు ఈ విషయంపై సరైన సమాధానం ఇవ్వడం లేదని, ఇది పూర్తిగా తమ హక్కులను కాలరాయడమేనని వారు వాపోతున్నారు.

**భైంసాలో మహిళల నిరసన, కలెక్టరేట్ ముట్టడికి హెచ్చరిక**

ఈ విషయమై భైంసా మండలంలోని దెగాం గ్రామంలో మహిళలు ఆందోళన నిర్వహించారు. ఎప్పటికప్పుడు ₹2,016 పూర్తిస్థాయిలో చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే, జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ విధంగా నిరసన తెలపడం ద్వారా ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకువచ్చి న్యాయం పొందాలని వారు భావిస్తున్నారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, పింఛన్ దారులకు న్యాయం చేయాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉండ్రాళ్ళ రాజేశం రచించిన బాలకథా చంద్రిక పుస్తకావిష్కరణ

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ప్రముఖ బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం రచించిన బాలకథా చంద్రిక బాలల కథలు పుస్తకావిష్కరణ ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతి సమావేశ మందిరంలో చందమామ కథా రచయిత మాచిరాజు కామేశ్వరరావు చేతుల మీదుగా జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ రచయితలు పైడిమర్రి రామకృష్ణ, చంద్రప్రతాప్, ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, బూర్ల నాగేశ్వరావు, పుప్పాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఉండ్రాళ్ళ రాజేశం బాలల కోసం గేయాలు, కథలు, పద్యాలు తదితర ప్రక్రియల రచనలతో బాలసాహిత్య కృషిని కొనియాడారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్మన్



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండల పరిధిలో ఆదివారం పలు శుభకార్యాల వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన పెరుగు రమణ కూతురు సింధు వివాహం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ నూతన వధూవరులను ఆశీర్వదించి, తన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన కానుకంటి సంతోషి కూతురు రక్షిత వివాహం JSR ఫంక్షన్ హాల్లో వైభవంగా జరగగా, ఈ వేడుకలో పాల్గొన్న సత్యనారాయణ నూతన దంపతులను ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా జిత్య తండాకు చెందిన విఠ్లాఅవత్ చందర్ కూతురు సాంక పెళ్లిచూపులు కార్యక్రమంలో కూడా ఆయన హాజరై, కాబోయే కొత్త దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు కోల రాముల నాయక్, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల వికలాంగుల మహాగర్జనకు మద్దతు తెలిపిన బేడ బుడజంగాల నాయకులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల పట్టణ కేంద్రంలో బేడా బుడగ జంగాల కాలనీలో సంఘం పెద్దలు తిరుమాలయ్య సమావేశం ఏర్పాటు చేసిసా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగుల 6000, చేయూత పెన్షన్ దారుల 4000 పెన్షన్,ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 ఏళ్లు గడుస్తున్న అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆగస్టు 6న జగిత్యాల వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల మహా గర్జన సన్నహాకా సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా బేడ బుడగ జంగాల సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, నియోజికవర్గ కో ఇంచార్జి, పొడేటి సునీల్, బేడ బుడగ జంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి : టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్



**చట్టం భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన తొలి మలిదశ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టీ యుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకాలను విస్మరించినందున ఆ ప్రభుత్వాన్ని గద్దె దించామని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా నూతన అడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కన్వీనర్ గా సంగిశెట్టి క్రిస్టఫర్ కో కన్వీనర్లు గా ఎర్ర జాన్సన్, బాకారం, లావణ్య, మహమ్మద్, జహంగీర్, అలాగే కమిటీ సభ్యులుగా సింగారపు ఉప్పలయ్య (గుండాల) పాకాల అనిల్ (రాజపేట) దార్ల దుర్గయ్య (తుర్కపల్లి) ఎం కృష్ణ (యాదగిరిగుట్ట) అంజలి (రాజపేట) శ్రావణ్ (ఆలేరు) ఎలిమినేటి బుచ్చయ్య (ఆత్మకూరు) కొండాపురం శ్రీనివాస్ (భువనగిరి) బాలస్వామి (భువనగిరి) అడెపు శ్రీను (మోటకొండూరు) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఆగస్ట్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు వర్తిస్తాయి, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 31 ఆగస్టు 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు లిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.

## సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం




**చట్టం ఇందూర్ :** జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఇందూరు నగరంలోని ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం ప్రాంగణంలో కలం స్నేహం అసోసియేషన్ వారు నిర్వహించిన సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ, "స్నేహం అనేది మానవ జీవితంలో అత్యంత విలువైన సంబంధం అన్నారు. కలం ద్వారా స్నేహం పెంచుకుంటూ, భావాల పరస్పర మార్పిడికి వేదిక కల్పిస్తున్న కలం స్నేహం అసోసియేషన్ వంటి సంస్థలు ప్రశంసనీయం" అన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో కవులు కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కళలు మానవ వికాసానికి తోడ్పడుతాయి అన్నారు. కలల పట్ల ఇంత మంది మహిళలు ఆసక్తి కనపరచడం అద్భుతంగా ఉందని మహిళా సాధికారాతలో భాగంగా ఎందరో కవులను తీర్చి దిద్దుతున్న జాతీయ కలం స్నేహం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య ని, ఉపాధ్యక్షులు హరిప్రియని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు తమ కవిత్వంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, యువ కళాకారులు నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి పలువురు సాహితీ, సంగీత ప్రియులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాలేశ్వరం కమిషన్ నివేదికసుడిగుండంలో కేసీఆర్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** తెలంగాణ ఆవిర్భావం తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు అవకతవకలు, నాణ్యతా లోపాల ఆరోపణల సుడిగుండంలో చిక్కుకుంది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.సి. ఘోస్ నేతృత్వంలోని కమిషన్ సమర్పించిన నివేదికలో వెల్లడైన కీలక అంశాలు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (KCR), అప్పటి ప్రభుత్వం, మరియు ఉన్నతాధికారుల పాత్రపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నివేదిక అధికారికంగా వెలువడనప్పటికీ, మీడియాకు లీకైన వివరాలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

**నివేదికలోని కీలక ఆరోపణలు!**

కమిషన్ నివేదిక ప్రధానంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన లోపాలపై దృష్టి సారించింది. 115 మందికి పైగా సాక్షులను విచారించి, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (NDSA) నివేదికలను విశ్లేషించిన కమిషన్, బ్యారేజీల డిజైన్‌లో లోపాలు, నిర్మాణ నాణ్యతలో ప్రమాణాలు పాటించకపోవడమే ఈ వైఫల్యానికి ప్రధాన కారణమని తేల్చినట్లు తెలుస్తోంది. భారతీయ ప్రమాణాల కోడ్ (IS 7349:2012) పాటించకపోవడం, గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ అమలు చేయకపోవడం వంటి తీవ్రమైన ఆరోపణలను కూడా నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

**ప్రాజెక్టు రీ-డిజైన్ వెనుక మర్మం**

కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత వివాదాస్పదమైన అంశం ప్రాజెక్టు రీడిజైన్. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు కింద మొదట తుమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదించిన బ్యారేజీని మార్చి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీలను నిర్మించారు. ఈ మార్పు వల్ల ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగిందని, దీని వెనుక కేవలం సాంకేతిక కారణాలు మాత్రమే లేవని విమర్శకులు ఆరోపిస్తున్నారు. అయితే, జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు హాజరైన కె. చంద్రశేఖర్ రావు, ఈ నిర్ణయాలు పూర్తిగా ఇంజనీర్ల పర్యవేక్షణలో, సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) వంటి సంస్థల సూచనల మేరకే జరిగాయని వివరించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై కమిషన్ నివేదికలో ఏమని పేర్కొన్నది అనేది ఇంకా స్పష్టంగా తెలియదు.

**నిర్లక్ష్యం నేరపూరితమేనా?**

నిర్మాణ సంస్థ (L&T) 2019 నవంబర్ నుంచి 2023 వరకు దెబ్బతిన్న రక్షణ వ్యవస్థలను సరిచేయడానికి తగిన డిజైన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి పదేపదే లేఖలు రాసినా, మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలే వరకు ప్రభుత్వం స్పందించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ నివేదిక, ఈ నిర్లక్ష్యాన్ని నేరపూరితమైనదిగా పరిగణించవచ్చా లేదా అనేది చట్టపరమైన విచారణకు వదిలేసినట్లు సమాచారం. ఈ నిర్లక్ష్యానికి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న టి. హరీష్ రావు, ఉన్నతాధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

**కేంద్ర ప్రభుత్వం పాత్రపైనా అనేక ప్రశ్నలు**

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు వచ్చినా, ఆ తర్వాత దాని నిర్మాణంలో జరిగిన లోపాలను పర్యవేక్షించడంలో కేంద్ర సంస్థలు, ముఖ్యంగా కేంద్ర జల మండలి విఫలమయ్యాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రాజెక్టును మొదట 'ఇంజనీరింగ్ అద్భుతం'గా ప్రశంసించిన కేంద్ర జలమండలి, బ్యారేజీల వైఫల్యంపై సరైన నిఘా పెట్టలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి కేవలం రాష్ట్రప్రభుత్వం మాత్రమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం కూడా పర్యవేక్షణ లోపానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



**రాజకీయ పరిణామాలు, కేసీఆర్ మౌనం**

కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, అప్పటి మంత్రులు, ఉన్నతాధికారులపై అభియోగాలు మోపే అవకాశం ఉంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నివేదికను వ్యూహాత్మకంగా ఉపయోగించుకుని, క్రిమినల్, విభాగపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇది BRS పార్టీకి, ముఖ్యంగా కేసీఆర్‌కు రాజకీయంగా పెద్ద దెబ్బ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై కేసీఆర్ మౌనంగా ఉండటం కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టును తన ప్రతిష్ఠకు చిహ్నంగా భావించిన ఆయన, ఇప్పుడు దాని వైఫల్యంపై స్పందించకపోవడం వెనుక వ్యూహాత్మక మౌనం దాగి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వివాదంపై స్పందిస్తే అది మరింత రాజకీయ చర్చకు దారితీస్తుందని, ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని తమకు అనుకూలంగా వాడుకుంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, కాళేశ్వరం కమిషన్ నివేదిక తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని చెప్పవచ్చు. భవిష్యత్తులో ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి – 20వ విడత జమ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత నిధులను నేరుగా జమ చేసిన నేపథ్యంలో, ఆయనకు కృతజ్ఞతగా మాసాయిపేటలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు తలారి మల్లేష్ ఆధ్వర్యం వహించారు. పార్టీలోని ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా మండల పార్టీ అధ్యక్షుడు మోలుగు నాగేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాపన్నగారి వేణు, ఉపాధ్యక్షుడు పాపన్నగారి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, సీనియర్ నాయకులు గుండ్ల రాజు, బలిజ శేఖర్, చీటిమిల్లా సాయి కుమార్, యువ మోర్చా అధ్యక్షుడు విఠల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆకారం బాబు, బూత్ స్థాయి నాయకులు గౌరవల్ల రాములు, మల్లాపురం సాయి, కుమార్ యాదవ్, పలపు సురేష్, పలపు అశోక్, సత్యనారాయణ, నరేష్, కుమ్మరి నరేందర్, రాజు, కేతావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో సమాజసేవ – యువ నాయకుడి వినూత్న విజన్



**చట్టం, ఎల్లారెడ్డి :** తన స్వగ్రామానికి సొంత ఖర్చుతో సేవలందిస్తూ యువ నాయకుడిగా ఆదర్శంగా నిలుస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ సబ్దల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బయ్యానీ సందీప్ కుమార్. ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్పూర్ గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన పచ్చి గడ్డి నివారణకు ప్రత్యేకంగా స్ప్రే చేయించి పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చింతల బాలయ్య, నాయకోటి నారాయణ, బయ్యానీ సాయిలు, బత్తుల కిట్టు, సంగమేశ్వర్ పాల్గొని సందీప్ కుమార్ చేసిన ఈ మంచి పనిని ప్రశంసించారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ, మా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ను నేను నా జీవితంలో ఆదర్శంగా తీసుకున్నాను. ఆయన చేసిన అభివృద్ధి పనులను నేను కూడా నా స్థాయిలో అనుసరిస్తాను. ఊరికి ఉపయోగపడే విధంగా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలన్న స్పూర్తితో ముందడుగు వేసిన సందీప్ కుమార్‌ను గ్రామస్థులు అభినందించారు.

## ఐలాపూర్ రైతువేదికలో బీఆర్ఎస్ ప్రెస్ మీట్‌కు పోలీసుల అడ్డు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలపూర్ గ్రామ రైతువేదికలో ప్రెస్ మీట్ ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ .... 20 ఏండ్ల నుండి రాజకీయం చేస్తూ కనీసం వార్డ్ మెంబర్ గా, కౌన్సిలర్ గా, ఎంపిటిసిగా గెలవని చిన్న నాయకుడు జువ్వాడి కృష్ణరావు .... రాష్ట్రంలోనే ముఖ్యమైన 150 మంది ప్రజాప్రతినిధుల్లో ఒకరైన ఎమ్మెల్యే ను సవాల్ కి పిలవడం సిగ్గుచేటని అన్నారు. మండల నాయకులమైన మేము మీ రేవంత్ రెడ్డి ని సవాల్ కి పిలిస్తే ఎలా ఉంటదో.... కృష్ణరావు కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ ను సవాల్ కి పిలవడం అదేవిదంగా ఉందని ఎద్దేవా చేసారు. సవాళ్లు బంద్ చేసి కోరుట్ల ప్రజలు అయిదు సార్లు ఎందుకు ఓడగొట్టిర్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో యూరియా కొరత ఉందన్న విషయం వాస్తవమని, అధికారంలో ఉండి రైతులకు మేలు చేయాలి తప్ప, ప్రతిపక్ష నాయకులని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం తగదని అన్నారు. మీరు ఎంత రెచ్చగొట్టిన మేము ప్రజలపక్షాన ఉంటం తప్ప నీ లాంటి చిన్నస్థాయి నాయకుల మాటలు పట్టించుకోమని అన్నారు. ధర్మపురి వాసి అయిన జువ్వాడి కృష్ణరావుకు అయిదు సార్లు ఓడగొట్టిన కోరుట్ల నియోజవకవర్గ ప్రజలంటే ఈర్ష అని, అందుకే ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి సృష్టిచాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన మా కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరం కలిసి ఉంటామని తెలిపారు. అంతలోనే ప్రెస్ మీట్ ని పోలీసులు అడ్డుకున్నారు. ప్రెస్ మీట్ పెడితేనే భయపడే కృష్ణారావు కు సవాళ్లు ఎందుకని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదది కారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ రెండో వార్డులో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్, వెంకటాపూర్ సర్పంచ్ గొల్లపల్లి సురేఖ మల్లేశం, మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొనీ ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కాలనీలో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు స్థానిక ప్రజలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో రెండవ వార్డు ప్రజలలో ఆనందం వెల్లివిరిసింది, వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులకు ఇది పరిష్కారంగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు. అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే మదన్మోహన్ పై ప్రజలందరిలో కృతజ్ఞతాభావం వ్యక్తమవుతోంది.

## ఎల్లారెడ్డిలో జోరుగా వాహన తనిఖీల

**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలం పెద్ద చెరువు కట్ట సమీపంలోని సబ్దల్పూర్ గేటు వద్ద ఆదివారం మధ్యాహ్నం పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరగగా, ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ఇతర వాహనాలను ఆపి సంబంధిత పత్రాలు, బీమా, లైసెన్సు, రిజిస్ట్రేషన్ పలు పత్రాలను అధికారులు గమనించారు. పెండింగ్‌లో ఉన్న చలాన్లు క్లియర్ అయ్యాయా లేదా అన్న విషయాలను బాగా పరిశీలించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురిపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాల్సిన అవసరం ఉంది. నిబంధనల్ని ఉల్లంఘించడం వల్ల ప్రాణాపాయం ఏర్పడే అవకాశముందని, ప్రజలకు సూచించారు.

## అక్రమంగా తిన్న గొర్రెల డబ్బులను కక్కించాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** గత ప్రభుత్వ హయాంలో గొల్ల కురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమంగా తిన్న గొర్రెల డబ్బును కక్కించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జి.ఎం.పి.ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జిఎంపిఎస్ మూడో జిల్లా మహాసభ జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ఉడుత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్ల కురుమలను కోటేశ్వరరావు చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల కురుమలకంటే ఎక్కువగా కొంత మంది పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు లాభపడ్డారు. అవినీతిని అరికట్టాలని జి ఎం పి ఎస్ ఆధ్వర్యంలో అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. గతంలో ఏసీబీ విచారణలో 700 కోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించగా, ప్రస్తుతం ఈ డి వెయ్యి కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటించింది. ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి అన్ని జిల్లా, మండల స్థాయిలో పూర్తిస్థాయిలో వివరాలు రాబట్టాలని కోరారు. సమగ్ర విచారణ జరిపితే మరిన్ని కోట్ల అవినీతి బయటపడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు, దళారులు గొల్ల కురుమల డబ్బులను పందికొక్కుల్లా మెక్కారని ఆ అవినీతి డబ్బును వెంటనే కక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి సాకుతో గొర్రెల పంపిణీ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుంది. అది గనుక జరిగితే గొల్ల కురుమలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా కనీసం నట్టల నివారణ మందులు ఇవ్వడంలేదు. అనేక ప్రమాదాల్లో గొర్రెలు మరణించినప్పుడు ఇన్సూరెన్స్ కల్పించడంలేదు. 50 సంవత్సరాలు నిండిన పెంపకందార్లకు ఐదువేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ గొల్ల కురుమలు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివిపియాలని అన్ని రంగాలలో రానించాలని కోరారు. ఈ మాసభలో ఏగుర్ల ఎల్లయ్య,బైతి శేఖర్, దాసరి కనకయ్య, బర్మ కొమురయ్య, ఈరు లింగయ్య, కొమురెల్లయ్య, బెడిదే బాల మల్లు , బెడిదే కొమరయ్య, వాసూరి స్వామి, ఆలేటి ఆంజనేయులు, వేల్పుల రాజు, ఇరుమల కుమార్ అల్ల శ్రీకాంత్, ప్రశాంత్, బోడపట్ల సత్తయ్య, తుప్పతీ కనకయ్య ల తోపాటు గొల్ల కురుమల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి అవగాహన



**చట్టం న్యూస్ బీర్కూర్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్, బీర్కూర్ తాండ గ్రామంలో మరియు బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో పోలింగ్ బూత్ సంపర్క్ అభ్యాన్ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ బూత్ 176,184,185 బూత్ లల్లో బూత్ కమిటీ సభ్యులతో వారి పోలింగ్ బూతులలోని ప్రతి ఇంటికి వెళ్లి డోర్ స్టిక్కర్ మరియు పాంప్లెట్ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్ల.సాయికిరణ్, బూత్ అధ్యక్షులు పందరి ,బాలాజీ, తారాచంద్, బిజెపి మండల ఉపాధ్యక్షులు బసవరాజ్ బిజెపి నాయకులు మనోజ్, సాయిబాబా, తదిత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్లో కలకలం

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా భిక్కనూరులో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్లో దారుణం చోటుచేసుకుంది. పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన అశ్విని (24) తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ లో పీజీ తెలుగు విభాగం 2 వ సంవత్సరం చదువుతోంది. కాగా, ఆదివారం రాత్రి 7:30 ప్రాంతంలో తన గదిలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన సౌత్ క్యాంపస్ లో కలకలం రేపింది. .తోటి విద్యార్థులు ఈ విషయాన్ని వెంటనే ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్యాంపస్ కు చేరుకుని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం విద్యార్థిని మృతదేహాన్ని కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. విద్యార్థిని అశ్విని ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రిన్సిపల్ సహా విద్యార్థుల ద్వారా వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ విషయమై ఎస్సై ఆంజనేయులును సంప్రదించగా ఇంకా కేసు నమోదు చేయలేదని చెప్పారు. ఆత్మహత్యకు బలమైన కారణాలు ఉండవచ్చని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. మధ్యాహ్నం నుంచి ఫోన్లో మాట్లాడడం తోటి విద్యార్థులు గమనించినట్లు స్థానికులు చెప్పారు.

## రాష్ట ఏఐసీసీ ఇన్‌చార్జ్కు వినతి పత్రం అందజేసిన జిల్లా మాల మహానాడు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజకవర్గం ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కి, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ ఉప వర్గీకరణ కింద 26 మాల ఉప కులాలకు కేవలం 5% రిజర్వేషన్లు, నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు 22, 41, 62, 77, 91, కేటాయించడం వల్ల దాదాపు 30 లక్షల మంది మాల ఉప కుల విద్యార్థులు, నిరుద్యోగ యువత, ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ నిజామాబాద్ జిల్లా మాల మహానాడు ప్రతినిధులుగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన SC ఉపవర్గీకరణ కారణంగా 26 మాల ఉపకులాలకు జరిగిన తీవ్రమైన అన్యాయాన్ని మేము వినయంగా వారి దృష్టికి తీసుకువస్తున్నాము అన్నారు. ఆగస్టు 1, 2024న, సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ప్రతి రాష్ట్రం లోని సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ఎస్సీ ఉప వర్గీకరణను నిర్వహించడానికి అనుమతిస్తూ తీర్పును వెలువరించిందన్నారు. అదే రోజు తెలంగాణ ముఖ్యమంత్రి శాసనసభలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉప వర్గీకరణను మూడు గ్రూపులుగా అమలు చేస్తామని ప్రకటించారు. ఇది ఇతర రాష్ట్రాల కంటే చాలా విస్తృతంగా జరిగింది. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఎస్సీ ఉప వర్గీకరణ అనుభావిక డేటా ఆధారంగా చేయాలి.

## పలు నిశ్చితార్థ కార్యక్రమాల్లో ముధోల్ ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో ఆదివారం మంచి ముహూర్తం కారణంగా పలు మండలాల్లో నిశ్చితార్థ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముధోల్ శాసనసభ సభ్యుడు పవర్ రామారావు పటేల్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. వారు నిండు నూరేళ్లు సుఖశాంతులతో కలిసి జీవించాలని, తమ దాంపత్య జీవితాన్ని బంధువులు, ఇరుగుపొరుగు వారితో అనుబంధంగా కొనసాగించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు జాదవ్ రాజేష్ బాబు, సోలంకే భీమ్రావు, శివాజీ పటేల్, పార్టీ కార్యకర్తలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువాతో సత్కరించారు.

## ఘనంగా సుకుమార్ జయంతి వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ కి చెందిన ఉయ్యాల సుకుమార్ జయంతి వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ నగర్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పలుకలు ,నోట్ బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుకుమార్ చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఉయ్యాల నరసయ్య, ప్రముఖ వైద్యులు రేగొండ రాజేష్, నేటి ఉదయం ఎడిటర్ బలిజ రాజారెడ్డి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు వనతడుపుల మురళి, ప్రకాష్ గిన్నెల శ్రీకాంత్, రేగొండ శిరీష్, ఉయ్యాల శోభన్, కండ్లే మైకల్, ఉయ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సుకుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో సిపిఎం పార్టీ ప్రత్యేక సమావేశం




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం బాసరలోని సింధూర లాడ్జిలో నిర్వహించడం జరిగింది. రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ స్కైలాబ్ బాబు గారు హాజరై తరగతులు బోధించారు. మతము మతోన్మాదము మరియు పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం అనే రెండు క్లాసుల ను బోధించారు..మతము వ్యక్తిగతం మతోన్మాదం అంటే ఒక మతం వారు ఇంకో మతాన్ని ద్వేషించడం మతం ఒక వ్యక్తికి పరిమితమైతే ఎవరికి ఇబ్బంది లేదు. కానీ అదే వ్యక్తి ఇంకో మతాన్ని ద్వేషిస్తూ ఘర్షణ పడితేనే ఇబ్బంది. కమ్యూనిస్టు కార్యకర్తలుగా కుల మతాలకతీతంగా సమ సమాజం కోసం పనిచేయాలన్నారు. ఒక మనిషిని ఇంకో మనిషి దోచుకోనటువంటి సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. పేదలు మరింత పేదలవుతుంటే ధనవంతులు అత్యంత సంపన్నులై కూర్చున్నారు. బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత సంపన్నుల సంఖ్య 200 దాటింది అన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి పోరాటాల నిర్వహించి పరిష్కారం అయ్యే విధంగా పనిచేయాలన్నారు. ఆదివారం రాజకీయ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌతమ్ కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బొమ్మెన సురేష్, బానోతు సుజాత, జిల్లా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ పల్లికొండ గంగామణి, ప్రసాద, లలిత, నాగెల్లి నరసయ్య, తొడసం శంభు, డిపోశెట్టి, అవర్గముత్యం భైంసా ఏరియా కమిటీ నాయకులు తిమ్మాపురం ముత్తన్న, మామూళ్ల కృష్ణదాస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు. విప్లవ అభినందనలతో డి పోశెట్టి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సివిల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పట్టా ప్రధానం



**చట్టం, భైంసా :** భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ పత్రిక భైంసా ఇన్చార్జ్ ప్రకాష్ కుమారుడు. ఎస్ కైలాస్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టాను పొందారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో మహేంద్ర యూనివర్సిటీ హైదరాబాద్ మహానగరంలోని చైర్మన్ మహేంద్ర చేతుల మీదుగా పట్టను పొందగా ఆనందం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు గ్రామస్తులు తోటి మిత్రులు బంధువులు కైలాస్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పొన్నాల బాలయ్య కు సినారె పురస్కారం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట చెందిన ప్రముఖ కవి రచయిత పొన్నాల బాలయ్య ఆదివారం హైదరాబాద్ లో జరిగిన ఉత్సవంలో మహాకవి సినారె సాహిత్య పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులో సినారె కళాపీఠం, తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన ఉత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని పొందారు. పద్మభూషణ్, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా.సి.నారాయణరెడ్డి 94 వ జయంతి సందర్భంగా సినారె సాహిత్య పురస్కారం అందించారు. ఉత్సవంలో సంస్థ అధ్యక్షులు మల్లెకేడి రాములు, సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డి , కవి, రచయితలు భైస దేవదాసు, కాకుమాను సునీల్ , దాసరి దయానంద్ రెడ్డి, ప్రముఖ సంఘసేవకులు డా.పోరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన నారాయణరావు పటేల్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** జనహిత పాదయాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పాదయాత్ర చేపడుతున్న తరుణంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో ఉన్నందున ఆదివారం నిర్మల్ అటవీ శాఖ అతిథి గృహంలో ఆదివారం నిర్మల్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావును ముదోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం పూలమాల శాలతో ఘనంగా సత్కరించి జనహిత పాదయాత్రలో భాగంగా పాల్గొన్నారు. వీరి వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎంపీ అర్వింద్ ధర్మపురి నిధులు మంజూరు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట్ ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి మల్లాపూర్ కురుమ సంఘం భవన నిర్మాణంనికి వాల్గొండ శ్రీ రామేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం పాతదామరాజు పల్లి పద్మశాలి సంఘం భవన నిర్మాణం. కోసం ఎంపీ ల్యాండ్స్ నుండి నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, మల్లాపూర్ మండల ఇన్చార్జి వద్దేపల్లి శ్రీనివాసన్ మల్లాపూర్ మండల బిజెపి ప్రబారి పీసు రాజేందర్ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని, సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు.

## శ్రమదానం చేసిన ఏఐసీసీ ఇంచార్జి



**చట్టం ఆర్మూర్:** జనహిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఆదివారం రోజు ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఆలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆమె కార్యకర్తలతో కలిసి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆలూరు మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఖానాపూర్ నియోజకవర్గంలో జనహిత పాదయాత్రకు జన నీరాజనం

- **పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క**
- **మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తల పూల వర్షం**

**చట్టం, నిర్మల ప్రతినిధి :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం నిర్మల్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రకు ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనం పలికారు. ఖానాపూర్ నియోజకవర్గం సుర్జాపూర్ గ్రామం వద్ద గజమాలతో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా మీనాక్షి నటరాజన్ వెంట టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అనసూయ సీతక్క, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ముధోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ పార్టీ శ్రేణులు, ప్రజలు నడిచారు. సుర్జాపూర్ గ్రామ శివారు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు జనహిత పాదయాత్రకు తరలిరావడంతో రహదారులు కిటకిటలాడాయి. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులైన తర్వాత మొదటిసారిగా ఖానాపూర్ నియోజకవర్గానికి సుగుణక్క రావటంతో పాదయాత్రలో ఆమె వెంట మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఇందిరా ఫెల్లోషిప్ కోఆర్డినేటర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ల రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించేదే లేదు

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణంలో జిల్లా ఇంచార్జి గుడిసె ప్రభు నేతృత్వంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ బీసీల చైతన్యం రాజ్యాధికారమే లక్ష్యంగా గత ఏప్రిల్ 15న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో పురుడు పోసుకున్న మన ఆలోచన సాధన సమితి బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్ళడమే ధ్యేయంగా ప్రథమంగా రాష్ట్రంలోని 37 నియోజకవర్గాలను ఎంపిక చేసుకుని, ఆ నియోజకవర్గాలకు సంబంధించిన మండల కేంద్రాలలోకి,గ్రామాలలోకి విస్తృతంగా బీసీ భావజాల వ్యాప్తి చేయడం కోసం గ్రామ బాట కార్యక్రమం తీసుకుని, గ్రామ బాటలో భాగంగా గత జూన్ 15 న రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత మన ఆలోచన సాధన సమితి (మాస్)జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. చాలా అద్భుతమైన స్పందన బీసీ వర్గాల నుండి, మేధావి వర్గం నుండి రావడం గ్రామీణ బీసీ కులాలలో చాలా పెద్ద ఎత్తున బీసీ భావజాలం ఎక్కించడానికి చేసిన చేసిన కృషి విజయవంతం ఐన నేపథ్యంలో మలి విడత గ్రామ బాట కార్యక్రమాలను తీసుకుని నేడు 350 కిపైగా సెంటర్లలో మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చిన్న కోడూరు మండల కేంద్రంలో మరియు సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పూస రవి, దువ్వల శ్రీకాంత్, రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# కలం స్నేహం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎల్లమ్మ గుట్ట మున్నూరుకాపు సంఘం భవనంలో ఆదివారం కలం స్నేహం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం లో భాగంగా కవి సమ్మేళనం చేపట్టిన తర్వాత కొందరు కవులు తమ కవితలు ఆలపించగా రవి గాంచని చోట కవి గాంచును ఇలా ఎన్నో పద్య కవితలు ఆలపించగా అనంతరం కవి కళాకారులు నిర్మల్ జిల్లా కళాకారులకు కళా అభిమానులకు నిజమైన సాహిత్య ఆనందాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ కవులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాకు చెందిన కళాకారులను కలం స్నేహం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గోపాల్ ఆచార్య, నిర్వాహకులు హరిరమణ, సుధ తదితరులు కు జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలకరించిన కళా ప్రతిభ ఈ కార్యక్రమంలో కలం స్నేహం నిర్మల్ జిల్లా అధ్యక్షులు దేవి ప్రియ, కార్యదర్శి కదారి దశరథ్, ఉపాధ్యక్షులు శ్యామల, కవులు రావుల గంగన్న, నాగరాజు, అంజయ్య, భూమన్న, సుజాత, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ నాట్య విభాగానికి చెందిన చిన్నారులు ప్రణవ శ్రీ, సరక్షి తమ నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. ఈ కార్యక్రమం సాహిత్యం, స్నేహం, సంస్కృతి మేళవింపుగా ముగిసింది. ప్రాంతీయ కవులు ఒకే వేదికపై కలుసుకొని భావాల్ని పంచుకోవడం విశేషంగా నిలిచింది.

# ఇంటింటికీ బీజేపీ ప్రతి గుండెకు మోదీ' కార్యక్రమం విజయవంతం చేయాలి: దినేష్ పటేల్ కులాచారి

**చట్టం ఇందూరు:** ఇంటింటికీ బీజేపీ - ప్రతి గుండెకు మోదీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్వాయి మండలం గన్నారం గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షులు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే గొప్ప సాధనంగా మారుతోందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని అన్నారు. గ్రామ స్థాయిలో కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా బూత్ స్థాయి నాయకులు నిబద్ధతతో పని చేయాలని ఆయన సూచించారు. ధన్‌పాల్ సూర్యనారాయణ, దినేష్ పటేల్‌తో పాటు ఇతర బీజేపీ నాయకులు గన్నారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆవాస్ యోజన, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, జనధన్, హర ఘర్ జల్, బేటీ బచావో తదితర పథకాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు వహీద్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు వహీద్ ఖాన్ పుట్టిన రోజు సందర్భంగా 28వార్డ్ యూత్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప మహేందర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి కృష్ణ పాల్గొని వహీద్ ఖాన్ కి సన్మానం చేసి పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ వహీద్ ఖాన్ ఇలాంటి ఇంకా ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని తెలిపారు. వహీద్ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల వారికి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్షద్ హుస్సేన్, జనార్దన్, మున్నా బాబా బబ్బు, వార్డ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని కళాశాలలోనే మృతి





**చట్టం హనుమకొండ ప్రతినిధి:** నయీమ్ నగర్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న మంచిర్యాల కు చెందిన మిట్టపల్లి శివాని (16)అనుమానస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతోంది.___కాగా విద్యార్థిని కుటుంబీకులకు ఎలాంటి సమాచారం అందించకుండానే మృత దేహాన్ని కళాశాల యాజమాన్యం వరంగల్ ఎంజీఎం కి తరలించారు. గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజిఎంకు మార్చురీకి తరలించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇదిఇలావుంటే మృతురాలు రాసిన సూసైడ్ నోట్ సంఘటన స్థలంలో లభ్యమైంది. కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాలని ఆ లేఖలో శివాని తన ఆవేదన వ్యక్తం చేసింది.

# భాష 'బెంగ'ల్



భాష యుద్ధానికి యావత్తు దేశమే సన్నద్ధమవుతోంది, సౌత్ రాష్ట్రాల్లో హిందీభాషపై పోరాటం కొనసాగుతోంది, మొన్న తమిళనాడుతో ప్రారంభమై, పరోక్షంగా కన్నడ, ప్రత్యేక్షంగా మరాఠీ, తెలంగాణ, ఇప్పుడు బెంగాల్ లో భాషపై యుద్ధానికి రెడీ అవుతోంది. సౌత్ లోని ఆయా రాష్ట్రాల్లో భాష పండితులు కూడా బీజేపీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కేంద్రం చేపడుతున్న భాష విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికీ బీజేపీ తాను పట్టుకున్న కుందేలుకు మూడు కాళ్లు అన్నట్లుగా మొండి వైఖరిని ప్రదర్శిస్తూనే ఉంది. ఆయా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ హిందీ బాషను రుద్దడంపై ఎదోరకంగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. దేశాభివృద్ధికి ఒకే జాతీయ భాష అవసరం లేదని భాషా ప్రయుక్త రాష్ట్రాలు గొంతెత్తుతూనే ఉన్నాయి. అయితే బీజేపీ పాలిత రాష్ట్రాలు మాత్రం సమర్థిస్తున్నట్లుగా కనిపించినా అంతర్గత యుద్ధమే చేస్తున్నాయి. ఒక వేళ తాము అనుకున్న రాష్ట్రాల్లో బాషా ప్రతిక్షేపన విఫలం అయితే బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అవిషయానికి వస్తే దక్షిణాదిలోని కొన్ని రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్ కూడా వేదిక అయ్యేలా కనిపిస్తోంది. అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగుభాషపై ఇప్పటికే బ్రతికించేందుకు భాషా వేత్తలు, సంఘాలు ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో బీజేపీ భాష విధానం బండరాయిలాంటిదే. ఇక వెస్ట్ బెంగాల్ సీఎం మమత భాషయుద్ధంపై సమరం పూరించారు. భాషా ఆందోళన్ ఉద్యమాన్ని ప్రారంభించారు. అయితే బీజేపీ పాలన రాష్ట్రాల్లో తమ భాష మాట్లాడితే వాళ్లని చిత్ర హింసలకు గురి చేస్తున్నారంటూ సీఎం మమత ఆరోపించారు. దేశంలో బెంగాల్ అంటే భయానక వాతావరణం ఉండేలా చేస్తున్నారంటూ మండిపడ్డారు.ఎన్ని కుట్రలు పన్నినా, ఏ రూపంలో సమస్యను తీసుకొచ్చినా అడ్డుకుని పరిష్కరించుకుంటామంటూ సీఎం మమత చెప్పారు. "అవసరమైతే, నేను నా ప్రాణాన్ని ఇస్తాను కానీ మన భాషను లాక్కోవడానికి ఎవరినీ అనుమతించనని హెచ్చరించారు. బెంగాలీ భాష మన గర్వం, గుర్తింపుకు చిహ్నం. దాన్ని కాపాడుకోవాల్సిందేనని పిలుపునిచ్చారు. సీఎం మమత స్టేట్ మెంట్లపై విమర్శలు వెల్లువత్తాయి. ఎన్నికల స్టాండు కోసం భాష యుద్ధం తీసుకున్నట్లయితే మాత్రం.. బెంగాల్ బంగపడక తప్పదు. బెంగాల్ కంటే ముందు హిందీపై యుద్ధం చేస్తున్న రాష్ట్రాలకు మమత ఎలాంటి అభిప్రాయాలను తెలపలేదన్న విమర్శలు వచ్చాయి. ఈసారి బెంగాల్ ఎన్నికలు దగ్గరయ్యే సమయానికి బీజేపీ కూడా భాషా బాణం వేసింది. దానిపై మమత స్పష్టత ఇచ్చేసరికి విమర్శలన్నీ పటాపంచెలయ్యాయి. రాష్ట్రం స్టాండ్ ను తీసుకున్నందుకే వేరే రాష్ట్రాల్లో జరుగుతున్న లాంగ్వేజ్ వార్ పై ఎలాంటి స్టేట్ మెంట్ ఇవ్వలేదనేది నిర్ధారణ అయింది. భాషకు వ్యతిరేకం కాదని, విభజనకు మాత్రమే వ్యతిరేకమని సీఎం మమత స్పష్టం చేశారు. ఒకే భాష విధానం, నినాదం స్థానిక భాషలప్రాతినిధ్యం తగ్గించేలా ఉంది. ఈ విషయంలో కేంద్రం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు, ఏదో చేతులు దులుపుకునే సమాధానాలే ఇస్తోంది. హిందీ తప్పనిసరి చేయడం అంత ముఖ్యం కాదు, భాషలతో కలిసి ప్రయాణిస్తే అదే మంచిది. స్థానిక విశ్వవిద్యాలయాల్లో భాషలపై పరిశోధనలు చేసి.. కొత్త పదాల కోసం దేవులాడుతుంటే హిందీ పేరుతో దానిపై దాడి చేయడం ఏమాత్రం సబబు కాదు. ప్రాంతాల్లో అవకాశాలకు భాష అవసరమైతే దాన్ని నేర్చుకోవడం తప్పేమీ కాదు.. అయితే మాతృభాషను మించి చేయాలన్నది మూర్ఖత్వమే. ఉత్తరాది ప్రాతినిధ్యం కోసం భాషను అడ్డుపెట్టుకోవడమేంటి ? భిన్న జాతులు, మతాలు, భాషల దేశాన్ని బీజేపీ విడదీసే ప్రయత్నం చేస్తోంది. వలసదారులు కూడా స్థానిక భాషలను గౌరవించి మమేకమవుతున్నారు.ఉత్తరాది భాషనే ఎందుకు జాతీయ భాష చేయడం ? అదేదో దక్షిణాది భాషను జాతీయ భాష చేస్తే తప్పేముంది ? బీజేపీ స్టాండు నిజంగా అభివృద్ధి, ఐక్యం కోసమైతే భాషలను వేరు చేసే ప్రక్రియను వెంటనే మానుకోవాలి. ఇలాంటి వివాదాలతోనే ఇతర దేశాల్లో పలు ప్రాంతాలు స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నాయి. లేదంటే భాష పేరుతోనే మన ఇండియా దేశం.. నార్త్, సౌత్ ఇండియాతో పాటు మరోన్నో ఇండియాలు పుట్టుకొచ్చే ఛాన్స్ ఉంది.

**పట్ట. హరిప్రసాద్, జర్నలిస్ట్**
**ఫోన్: 8790 84 3009**

# అశోక్‌నగర్ ప్రాంతాల్లో పోలీసులు నిర్భంధం.. పలువురు నిరుద్యోగుల అరెస్టులు

**చట్టం, చిక్కడపల్లి :** నిరుద్యోగులు ఎలాంటి ధర్నాలు, నిరసనలకు పిలుపునివ్వకపోయినా ఆదివారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో పోలీసులు నిర్బంధించారు. పలువురు నిరుద్యోగులను అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగులు రవి రాథోడ్, విశాల్, నితీష్, నవీన్, అమర్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాయకుడు రవి రాథోడ్ మాట్లాడుతూ.. ఎలాంటి ధర్నాలకు, నిరసనలకు పిలుపునివ్వకపోయినా.. చిక్కడపల్లి ,అశోక్ నగర్ ప్రాంతాల్లో మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఒక ససంవత్సరం కావడంతో శనివారం గాంధీగనర్‌లో పిండ ప్రదానం కార్యక్రమాన్ని చేశారు. దీంతో ప్రభుత్వం అక్కసుతో పోలీసుచేత నిరుద్యోలను అక్రమంగా అరెస్టు చేయించిందని మండిపడ్డారు. 2024 ఆగస్టు 2న అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని అదే రోజు అసెంబ్లీలో కనుమరుగైందని విమర్శించారు. ఆ జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని ఫైర్ అయ్యారు. ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా 60వేల ఉద్యోగాలు భార్తీ చేశామని ప్రతీ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారనని మండిపడ్డారు. నోటిఫికేషన్ విడుదల చేయకుండా ఏ విధంగా ఉద్యోగాలు భర్తీ చేశారని నిలదీశారు. ఎలాంటి లిటికేషన్ లేకుండా యూపీఎస్సీ తరహాల్లో నోటిఫికేషన్ విడుల చేయాలని డిమాండ్ చేశారు. ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. నోటిఫికేషన్ విడుల చేయని పక్షంలో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతామని హెచ్చరించారు.



# ప్రజాపాలనతో ప్రజలు బేజారు : పటోళ్ల కార్తీక్‌రెడ్డి




**చట్టం, బండ్లగూడ:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడలో పలు కాలనీల నివాసాల మధ్య మురుగునీరు శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు ఇటీవల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అంతే కాకుండా ఆదివారం గంధంగూడలో నిర్వహించిన ధర్నాకు హాజరు కావాలని కోరారు. దీంతో గంధంగూలో వివిధ కాలనీ వాసులు నిర్వహించిన ధర్నాలో కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఇక్కడి నుంచి తరలించే వరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. ఎస్‌టీపీని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. తద్వారా ప్రజలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వెంటనే ఎస్‌టీపీ నిర్మాణంను మరో చోటికి తరలించాలని ఆయన అధికారులను కోరారు. లేదంటే ఇక్కడ పెద్ద ఎత్తున ధర్నాలు చేయక తప్పదన్నారు. అసాధ్యం అయిన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు హామీలను నేరవేర్చడంలో విఫలం అయ్యారన్నారు. స్థానిక శాసన సభ్యులు ప్రజల ఇబ్బందులను గాలికి వదిలేశాన్నారు. త్వరలో రాజేంద్రనగర్‌లో ఉప ఎన్నికలు వస్తాయని అప్పుడు బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లపుడు అండగా ఉంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు, రాముడు యాదవ్, రవీందర్ రెడ్డి, వెంకటేష్, గంగని రవికుమార్, సుధాకర్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, శాంతినాయక్, శాంతికుమార్, చంద్రశేఖర్, పాండు, పెంటయ్యయాదవ్, ఇస్మాయిల్ ఇంతియాజ్, సయ్యద్ హాజి, శాముల్, రాజ్‌కుమార్, నరసింహ, కీర్తికాంత్, జ్యోతి, మాధవి, యుగంధర్, జావేద్, రాజు, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలాస్ గ్రామంలోని కాశి గుండం శివాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సిందే



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండల కేంద్రం లోని కౌలాస్ గ్రామంలోని శివారులో పూర్వం వందల ఏళ్ళ క్రితం నిర్మించిన కాశీ గుండం శివాలయాన్ని జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే ఆదివారం నాడు బి ఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అనిత సింగ్, శంకర్ పటేల్ తో కలిసి కాశి గుండం శివాలయాన్ని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా శ్రావణమాసం ప్రారంభం లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే పలు దేవాలయాలను సందర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది అందులో భాగంగానే కౌలాస్ గ్రామంలోని అతి పురాతనమైన ఈ కాశీగుండం శివాలయము ఎన్నో సంవత్సరాల నాటిది కావడం విశ్లేషం, ఇక్కడ దర్శించుకున్న వారు కాశికి వెళ్లి ఆ శివుని దర్శించుకున్నంత ప్రాప్తి కలుగుతుందని ప్రగాఢ నమ్మకం శ్రావణమాసం వచ్చిందంటే చుట్టుపక్కల గ్రామాల శివ భక్తులు భారీ ఎత్తున పాల్గొంటారు ఈ గుడికి రావడం శివుని దర్శించుకోవడం జరుగుతుంది ,శివాలయము ముఖ్య అర్చకులు జోషి మాజీ ఎమ్మెల్యే ను సాధారణంగా ఆహ్వానించి సన్మానించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం మొక్కులు తీర్చుకున్న మాజీ ఎమ్మెల్యే తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మహిళా సీనియర్ బి ఆర్ఎస్ నాయకురాలు కౌలాస్ కోట రాజ వంశిస్తురాలు రాణి అనిత సింగ్ శంకర్ పటేల్, విట్టు పటేల్, వాస రే రమేష్ హనుమ గౌడ్ విశ్వనాథ్ జోషి సాయిలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు చోరీ



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో బంగారు ఆభరణాల దొంగతనంతో కలకలం రేగింది. గ్రామానికి చెందిన బైరం జెకోబ్, కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల తన కుమారుడి ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆయన దంపతులు అంకుల్ క్యాంప్‌లో ఉన్న కుమారుడిని చూడటానికి వెళ్లి వారం రోజులుగా అక్కడే ఉన్నారు. ఆదివారం ఉదయం ఆరు గంటల సమయంలో, జెకోబ్ ఇంటికి తాళాలు పగలగొట్టబడి ఉన్నట్లు ఆయన తమ్ముడు శ్రీనివాస్ గమనించి వెంటనే సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకుని పరిశీలించగా, బీరువా తాళాలు విరగబడి, అందులో ఉంచిన ఒక తులం బంగారు గొలుసు, అర్ధ తులం బంగారు ఉంగరాలు మాయమైపోయినట్లు గుర్తించారు. జెకోబ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ, ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ దొంగతన ఘటన స్థానికంగా ఉత్కంఠ కలిగించింది. గ్రామస్తులు భద్రత పరంగా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# మన ఐక్యత మన బలం



చట్టం, నిర్మల్ ప్రతినిధి : టీం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాదు మహానగరంలోని పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అబిడ్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్మిక, మైనింగ్, ట్రైనింగ్ ఉపాధి శాఖ మాత్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి రాష్ట్రస్థాయిలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఎం రవీందర్ టీం కార్యదర్శి మాట్లాడుతూ మన ఐక్యత మన బలం పే బ్యాక్ టు ద సొసైటీ లో భాగంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాలాజాతి మనవడకై అందరూ ప్రతిమ భూనీ ప్రతిమల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జాతి మనుగడకై ప్రతి మాల ఉద్యోగ రీత్యా నే కాకుండా ఉద్యమ అవసరం వచ్చినందుకు దీన్ని పరిగణంలోకి తీసుకొని ఇటీవలనే వర్గీకరణ జరిగిన తరుణంలో పెట్టికేలకు మాల జాతి అందరూ ఏకతాటిపై వచ్చి తమ సమస్యలను సామరస్యంగా జరినం చేసుకోవడానికి సమయం ఆసన్నమైందని లేదంటే రాబోయే మన పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది ప్రతి టీం సభ్యులు తమ బాధ్యతగా భావించి మన భవిష్యత్ తరాల కోసం కృషి చేయాలని సూచించారు. మాల ఉద్యోగుల ఐక్యత మాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుమార్ల నిరంజన్ వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్నగర్ టీం జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ నిర్మల్ జిల్లా నుండి కొంత అడెల్లు వాగ్మారే సురేష్ గోలి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన భోజనం అందించాలి



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని రెస్టారెంట్ కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు అన్నారు. ఆదివారం రాంపెల్లి నాగేశ్వర పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన గౌరమ్మ వంటిల్లు రెస్టారెంట్, మెస్ ను కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కిచెన్, పరిసరాలను పరిశీలించారు. యువత వ్యాపారాలు చేస్తూ ఉపాధిని పొందుతూ ఉన్నతంగా ఎదగాలని అన్నారు. రెస్టారెంట్ లో నాణ్యమైన భోజనాన్ని అందించి వినియోగదారుల ఆధార అభిమానాలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, కంబ సురేష్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు భూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, అమ్మచారిటబుల్ ట్రస్ట్ పౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఏనుగందుల ఉదయ్ కుమార్, తోట అజయ్, హరీష్ హిందూ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయులకు సౌకర్యాలు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కౌన్సిలర్ గాడిపల్లి కేశవ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యా సదస్సును స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరా నగర్ లో జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి విద్యా సదస్సుకు వక్తలుగా టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి మరియు వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానం సమీక్ష అనే అంశంపై కొండల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయ నియామకలకు సంబంధించి జిల్లా పరిషత్ చైర్మన్ నియామక ఉత్తర్వులు ఇచ్చే వారని ఉపాధ్యాయులకు సంబంధించి 18 రకాల పే స్కేల్స్ అమలులో ఉండేవని, ఉపాధ్యాయ జీతాలకు సంబంధించి లోకల్ ఫండ్ కింద జీతాలు ఇచ్చేవారని ఉపాధ్యాయ బదిలీలను పంచాయతీ సమితి అధ్యక్షులు నిర్వహించే వారని ఇలా అనేక సమస్యలతో ఆనాడు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడే వారన్నారు. ఈ ఉపాధ్యాయ సమస్యలన్నిటిపై నాటి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేస్తే ప్రస్తుతం ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలు ఉపాధ్యాయ నియామక ఉత్తర్వులు జిల్లా విద్యాశాఖ అధికారి ఇస్తున్నారని ఉపాధ్యాయుల జీతాల హెచ్చింపు కోసం పే రివిజన్ కమిషన్ వేస్తున్నారని ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం అమలు చేస్తున్నారని 010 హెడ్స్ కింద ఉపాధ్యాయులకు జీతాలను అందిస్తున్నారని పైరవీలకు తావు లేకుండా ఉపాధ్యాయులు బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ సిస్టం తీసుకువచ్చారని అన్నారు. రెండవ వక్త గా విచ్చేసిన టి పి టి ఎఫ్ పూర్వాధ్యక్షులు వేణుగోపాల్ విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉపాధ్యాయుల కర్తవ్యాల పై మాట్లాడుతూ కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో వివిధ రకాల సంస్కరణలు అనగా గతంలో తరగతి గది బోధన ఉపాధ్యాయ కేంద్రీకృతంగా ఉండేదని ప్రస్తుతం విద్యార్థి కేంద్రీయతంగా మారింది సంఘ ఉపాధ్యాయులు ఉపన్యాస బోధన పద్ధతి ద్వారా బోధించేవారు కొట్టేదార పద్ధతి డిజిటల్ బోధన బోధన తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధన చేస్తున్నారని ఏ సంస్కరణలు వచ్చినా స్వీకరించి బోధించడానికి ఉపాధ్యాయుడు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ ప్రభాకర్ రెడ్డి టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు దుకాణాల్లో చోరీ చేసిన నిందితుడి అరెస్ట్



**చట్టం ప్రతినిధి, సిద్ధిపేట (దుబ్బాక) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో శనివారం తెల్లవారుజామున రెండు దుకాణాల తాళాలను బద్దలు కొట్టి, దుకాణాల్లో ఉన్న సెల్ ఫోన్లను, నగదును దొంగిలించిన నిందితుడిని ఆదివారము ఉదయం అదుపులోకి తీసుకున్న ఘటన దుబ్బాక పట్టణంలో చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు ఘటన వివరాలను విలేకరుల సమావేశం నిర్వహించి తెలియజేశారు. దుబ్బాక పురపాలిక దుకాణాల సముదాయంలో ఉన్న మొబైల్ షాప్, రంగుల దుకాణాల తాళాలను గుర్తుతెలియని వ్యక్తి పగలగొట్టి, వాటిలోని 10 మొబైల్ ఫోన్లను, 1500 రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. దీనితో జరిగిన చోరీ ఘటనపై సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుబ్బాక సీఐ శ్రీనివాస్ సూచనల మేరకు దుబ్బాక పోలీసులు చుట్టుపక్కల ప్రాంతంలోని నిఘా నేత్రాలను క్షుణ్ణంగా పరిశీలించగా, పట్టణానికి చెందిన చెక్కపల్లి శివ అనే యువకుడు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.ఆదివారం దుబ్బాక బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా బ్యాగు వేసుకుని సంచరిస్తున్న నిందితుడు శివను గుర్తించిన పోలీసులు, వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.

# సింగరేణిలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు

- కారుణ్య నియామకాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది
- కార్మిక హక్కుల కోసం పోరాటాలు తప్పవు... టీబీజీకేస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్




**చట్టం రామగుండం:** సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆధిపత్యం చెలాయిస్తున్నారని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేస్) నాయకులను లక్ష్యంగా చేసుకొని కుట్రలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి,టీబీజీకేస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సింగరేణిలో 9 నెలల విరామం తర్వాత జూలై 30, 31 తేదీలలో నిర్వహించిన మెడికల్ బోర్డు సమావేశంలో పిలిపించిన 55 మంది ఉద్యోగుల్లో కేవలం ఐదుగురిని మాత్రమే అన్ఫిట్ గా ప్రకటించడం దారుణమని టీబీజీకేస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. మైనింగ్ స్టాప్ సోదరులకు సూటబుల్ జాబ్ పేరుతో జనరల్ అసిస్టెంట్ పోస్టుల్లో నియమించడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 100% అన్ఫిట్ లకు ఉద్యోగ భరోసా ఇవ్వాలని హామీ ఇచ్చారని, కానీ మెడికల్ బోర్డులో 80% నుండి 90% వరకు మాత్రమే ఇన్వాల్యుయేషన్ జరగడం వల్ల కారుణ్య నియామకాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజకీయ ఒత్తిడితో ట్రాన్స్ఫర్ అయిన టీబీజీకేస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జావిద్ పాషా, నూనె కొమురయ్యల బదిలీలను వెంటనే రద్దు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.మందమర్రి ఏరియాలో జరిగిన ప్రమాదంలో ఎస్డిల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రక్షణ కమిటీ సమావేశాలు జరగకపోవడం, యాజమాన్యం శ్రద్ధలేమి వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.ఎన్నికల ముందు 100% అన్ఫిట్ చేస్తామని AITUC, INTUC నాయకులు హామీ ఇచ్చి కార్మికులను మోసం చేశారని ఆరోపిస్తూ, ఇటీవల జరిగిన మెడికల్ బోర్డును పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుకంటి చందర్, పుట్ట మధు, మిర్యాల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, వడ్డేపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, మేడిపల్లి సంపత్, చెల్పూరి సతీష్, మాకు రమేష్, అన్వేష్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ముదంనపల్లి రాజేశం, ఇందురి సత్యనారాయణ, చిలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, దూట శేషగిరి, కొంగ్ర అంజయ్య, వాసార్ల జోసెఫ్, బొడ్డు రమేష్, రొడ్డ సంపత్, పులిపాక శంకర్, మీసరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి



**చట్టం నిజామాబాద్:** అఖిల భారత రైతు కూలీ సంఘం (AIKMS) జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం సిరికొండ మండలంలోని తాళ్ళరామడుగు గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ హాజరై ముఖ్య భోదన చేశారు. భాస్కర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకాలేదని, రైతు భరోసా పథకం ఆరంభ దశలోనే నిలిచిపోయిందని విమర్శించారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు సంవత్సరంగా పెంచలేదని, ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు మంజూరు చేస్తూ, అర్హులను విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదని చెప్పారు. మోదీ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తున్నప్పటికీ, కొన్ని అంశాల్లో మద్దతు ఇవ్వడమూ జరుగుతోందని పేర్కొన్నారు. మావోయిస్టులపై 'ఆపరేషన్ కగార్' పేరిట ఆదివాసులపై దాడులు చేసేందుకై కేంద్ర ప్రభుత్వం దారుణ మారణకాండలు చేపడుతోందని మండిపడ్డారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సమావేశంలో AIKMS జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు : సీఐ వెంకట్ రెడ్డి



**చట్టం నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి నూతన సీఐ వెంకట్ రెడ్డిని టీవైజేఎఫ్ మండల సభ్యులు శాలువాతో సత్కరించారు. అయన మాట్లాడుతూ.. పేకాట ఆడితే వదిలి పెట్టే ప్రసక్తి లేదని హేచ్చరించారు.పేకాట ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, వ్యసనానికి బానిసై అప్పులు చేసి కుటుంబాన్ని రోడ్డున పడేయొద్దని పేర్కొన్నారు. చివరికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. త్రాగి బండి నడపారాదని, పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవైజెఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**చట్టం న్యూస్ బాన్సువాడ :** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కేంద్రంలో ఉన్న ఎస్.సి,ఎస్.టి,కేజీబీవీ బాయ్స్,గర్ల్స్ వసతి గృహలల్లో విద్యార్థులకూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏ ఐ ఎస్ బి అఖిల భారత విద్యార్థి బ్లాక్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి మరియు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తరచూగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సంక్షేమ హాస్టళ్లల్లో జరుగుతున్న ఫూడ్ పాయిజాన్ సంఘటనల కారణంగా ఆదివారం వసతి గృహలల్లో విద్యార్థులతో మాట్లాడి వారి మధ్యన భోజనాన్ని తనిఖీ నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాని తప్పని సరిగా అందించాలి. అదేవిదంగా కనీస అవసరాలు తీర్చుకునే మరుగుదొడ్లు, స్నానపు గదులు సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని అన్నారు. ప్రిన్సిపాల్, వార్డెన్, ఉపాధ్యాయులు,సిబ్బందిలు విద్యార్థులకూ అందించే భోజనం విషయంలో ఎప్పటికప్పుడు నాణ్యతను చూసుకొని విద్యార్థులకూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి భోజనాన్ని అందించాలని వసతి గృహ ప్రిన్సిపాల్, వార్డెన్, ఉపాధ్యాయులకు సిబ్బందికి తెలియజేశారు.

# బాసరలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నారు అంతకుముందు ఒక బ్యాచ్కు చెందిన స్నేహితులందరూ ఒక తాటికి చేరుకొని అందరూ సంతోషంగా సామూహికంగా కలిసి ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తూ స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం కొందరు మాట్లాడుతూ...గతంలో అందరం కలిసి తరగతి గదిలో చిలిపి చేష్టలు చేస్తూ ఉపాధ్యాయులను ఏడిపించి పాత జ్ఞాపకాలను నెంబర్ వేస్తూ నవ్వించుకుంటూ కవ్వించుకుంటూ ఉన్న రోజులు అనేక ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ కొందరు వ్యాసరచన పాటల పోటీలో ఉత్తములుగా నిలిచిన వారైతే మరికొందరు ఇప్పటికీ విదేశాలు మంచి ఉన్నత స్థానంలో ఉన్నారని ఉద్యోగ వ్యాపార రీత్యా మంచి స్థానంలో ఉన్న వారి పేర్లు తీస్తూ స్నేహ బంధాన్ని ఎప్పుడు కూడా విడిపోని బంధం అంటూ స్నేహం అంటే ప్రాణానికి ప్రాణమిచ్చే స్నేహితుడిగా నిలిచిన వాడే స్నేహితుడు అంటూ తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మీడియా మిత్రులతో పాటు స్నేహితులు పాల్గొన్నారు.

# అంకాపూర్‌లో జనహిత పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆదివారం రోజు జనహిత పాదయాత్రలో భాగంగా ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జెండా ఎగరవేసి జాతీయ రహదారి నుండి గ్రామంలోని బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామ ప్రజలతో మాటా మంతిలో వారు మాట్లాడుతూ, అంకాపూర్ గ్రామం దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి గొప్ప గ్రామంగా కీర్తించబడ్డదని, గ్రామంలో పసుపు పంట చాలా ఉత్పత్తి జరుగుతుందని, గ్రామం పట్టణంలో కనబడుతుందని, అంకాపూర్ చికెన్ ఎంతో ప్రసిద్ధి చెందిందని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు అందించిన వినతి పత్రాలను వారు స్వీకరించారు. గ్రామంలోని యువకులు, కొడుకులు, కోడళ్ళు, కూతుళ్లు, అల్లుళ్లు, ఇతర దేశాలలో నివసిస్తున్న వారు అంకాపూర్ గ్రామాభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార చంద్రమోహన్, మార గంగారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘము నూతన కార్యవర్గంకు సన్మానం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గల నాగలింగేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు ఆదివారం రోజు నూతనంగా నియమితులైన పట్టణ పద్మశాలి సంఘము అధ్యక్షులు మేక మోహన్ దాస్, ప్రధాన కార్యదర్శి రమాకాంత్, కోశాధికారి భాస్కర్ లను శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిగొట గంగాధర్, సత్య శ్రీనివాస్ లు మాట్లాడుతూ, నూతన కార్యవర్గం మంచి సమాజ సేవకులు, సంఘ అభివృద్ధితో పాటు ఆర్మూర్ అభివృద్ధికి మీసేవలు చాలా అవసరం అని ప్రజా సేవలో ముందుండాలని, మిమ్మల్ని మంచి సేవకులుగా పేరు వచ్చే విధంగా నాగలింగేశ్వర ఆశీర్వాదం మీకు ఉండాలని కోరారు. మిమ్మల్ని సంఘ ప్రతినిధులుగా నియమించిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మీరు కోరినట్లు సంఘ అభివృద్ధితో పాటు, శ్రీనాగలింగేశ్వర ఆలయ అభివృద్ధికి కూడా కృషి చేస్తామని అన్నారు. మమ్మల్ని గుర్తించి సన్మానించిన ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్య శ్రీనివాస్, సలహాదారులు కలిగొట గంగాధర్, అంబికాబస రమేష్, కావేరి నర్సయ్య, బాళోజి, రాక్సీ రమేష్, నారాయణ, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న ట్రాక్టర్.. పలువురికి గాయాలు

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఆర్టీసీ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటన కామారెడ్డి మండలంలోని గర్గుల్లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి నుంచి అన్నారం వైపు వెళ్తున్న బస్సు గర్గుల్ శివారులోని శాంతినగర్ సమీపంలోకి రాగానే ట్రాక్టర్ ఎదురుగా ఢీకొట్టింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# మూడు జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంటు ముగింపు



**చట్టం ఆర్మూర్:** మూడు జిల్లాల స్థాయి నాకౌట్ టోర్నమెంట్ మ్యాచ్ లు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జావేద్ భాయ్ మినీ స్టేడియంలో నిర్వహించగా ఆర్మూర్ క్రికెట్ అకాడమీ తో నిర్మల్ జట్టు మధ్య జరిగిన 1వ మ్యాచ్ లో ఆర్మూర్ క్రికెట్ అకాడమీ టీం గెలుపొందింది, రెండవ మ్యాచ్ సల్లూ క్రికెట్ టీం తో కామారెడ్డి జట్టు పోటీ పడగ కామారెడ్డి గెలిచింది, ఆర్మూర్ క్రికెట్ అకాడమీ కామారెడ్డి మధ్య ఫైనల్ ఫైనల్ మ్యాచ్ లో ఆర్మూర్ క్రికెట్ అకాడమీ నిర్ణీత 20 ఓవర్లలో 159 పరుగులు చేసి, 6 పరుగులతో విజయం సాధించింది. విన్నర్ టీమ్ కు సౌద్ జాబ్రీ ట్రోఫీని బహుకరించారు. రన్నర్ టీమ్ కు లక్ష్మీనారాయణ ట్రోఫీనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్లు రతన్, సల్లు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# 968 టీఎంసీల నీటి వాటా ప్రాజెక్టుల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని ,రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి గా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు , ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్ల వాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరాకు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్, కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం నేరడిగొండ :** నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన కొప్పుల రవి కుమారుడి వివాహం నెరడిగొండ మండల కేంద్రంలో గల సూర్య గార్డెన్లో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, తిరుమల్ గౌడ్, సుధీర్ రెడ్డి, అభిలాష్, చిన్నయ్య, సోమన్న తదితరులు ఉన్నారు.

# గురువును ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



**చట్టం రామగుండం :** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ 198687 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు తమ గురువు శంకరయ్య సార్ ని ఘనంగా సన్మానించారు. విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్ర వేసిన శంకరయ్య సార్కు గుర్తుగా, వారు ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి, కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానం నిర్వహించారు. కేక్ కటింగ్ నిర్వహించి పూర్వ విద్యార్థులంతా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..... గురువు ఆశీస్సులే మాకు మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని మంచి సంకల్పంతో గురువును సన్మానించడానికే వినియోగించుకున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుల పోచం, అలీ బాబు, హఫీజోద్దీన్, కందుల సత్యనారాయణ, ఆర్. రవీందర్ రావ్, ఎడ్ల శేషు, ఎండీ మొయినొద్దీన్, ఉప్పల్ రావ్, హేమంత్ కృష్ణ, బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను సహించేది లేదు : బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పార్టీ సంబంధిత మాజీ సర్పంచ్ లను అక్రమ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మంత్రుల పర్యటన సందర్భంగా మా పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేసి సంబంధిత స్టేషన్కు కాకుండా ఇతర స్టేషనులకు పంపించి అక్కడ మాకు ఎలాంటి చాయలు గాని, తిండి గాని లేకుండా మమ్మల్ని పస్తులు ఉంచడం అలాగే మమ్మల్ని మధ్యాహ్నం టైంలో స్టేషన్ నుండి వదిలివేసి మీరు ఇంటికి వెళ్ళమని కనీసం మమ్మల్ని ఇంటి వద్దకు పంపమని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడగమని లేకుంటే మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పగానే మేము కాలినడకలో మా ఇండ్ల వద్దకు రావడం జరిగింది. కనీసం ఖైదీలకు ప్రతిరోజు టైంకు ఛాయలు, టిఫిన్స్, అన్నం అందించేవారు మాకు అందించకపోవడం జరిగింది. అలాంటిది మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేసి కనీసం ఒక ఖైదీల లాగ కూడా చూడకుండా మమ్మల్ని ఇలా అవమానపరచడం తీవ్రంగా ఖండిస్తూ ఇక మీదట ఇలాంటి అక్రమ అరెస్టులు చేసి ఇలా ఇబ్బందులకు గురి చేస్తే ముందు ముందు ఊరుకునేది లేదని, ఒక ప్రజా ప్రతినిధులను అనే విలువ లేకుండా మమ్మల్ని ఇలా అవమానపరచుడు సరైనది కాదని ఇక ముందట ఇలాంటి అవమానాలు చేసినట్లయితే ముందు ముందు నిరాహార దీక్షలు చేపట్టక తప్పదని మాజీ సర్పంచ్ లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధరణి రాజేష్, మెరుగు పోచం ధర్మాజీ కృష్ణ తుంగ పిండి సతీష్ కొల్లూరు సతీష్, నిమ్మ రాజుల రవి, ఒళ్లేపు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# గోదావరిఖని వద్ద రోడ్డు ప్రమాదం



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని విఠల్ నగర్ పరిధిలోని RG1 వర్క్‌షాప్ సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఇద్దరు యువకులు KTM బైక్‌పై అత్యంత వేగంగా ప్రయాణిస్తూ రైలు పట్టాల పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి బైక్‌ను అదుపుతప్పి దూసుకెళ్లారు. ఈ ఘటనలో యువకులకు స్వల్ప గాయాలయ్యాయి.ప్రక్కవారే అప్రమత్తమై వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, రెస్క్యూ చేసిన సిబ్బంది ఇద్దరినీ గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే, వేగం మించడమే ప్రధాన కారణమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై ఉత్తమ్ ఘాటు వ్యాఖ్యలు...



**చట్టం రామగుండం :** బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తూ తెలంగాణ డిప్యూటీ సీఎం, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. "బనకచర్లను నేను, మా ప్రభుత్వం మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకించాం. మా వినతుల ఆధారంగానే ఆ ప్రాజెక్టు తిరస్కరణకు గురైంది," అని స్పష్టం చేశారు.అయితే ఈ ప్రాజెక్టు చుట్టూ అనేక అభ్యంతరాలు ఉన్నాయని పేర్కొన్నారు. "ఇది ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ఉల్లంఘిస్తుంది. అంతేకాదు, నీటి హక్కులను తుంగలో తొక్కే ప్రయత్నం అని ఉత్తమ్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి టీడీపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలపై స్పందిస్తూ - "లోకేష్ అన్నదాన్ని పట్టుకుని బీఆర్ఎస్ అనవసరమైన దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుపై నిప్పులు చెరిగారు. "కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు వృథా చేశారు. పెద్దపల్లి జిల్లా, మంథని నియోజకవర్గంలో కట్టిన ప్రాజెక్టు నుంచీ ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని" విమర్శించారు. "ఈ ప్రాజెక్టు నీటి అవసరాల కోసం కాదని, కొంతమంది జేబులు నింపుకోవడానికే కట్టారని" ఆరోపించారు.నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తులో భారీ ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంది. ఘోష్ కమిటీ నివేదిక వచ్చిందైనా ప్రస్తుతం దానిపై మాట్లాడలేను" అని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం అగ్రో చైర్మన్ కాసుల

**చట్టం న్యూస్ బాన్సువాడ :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం వాస్తవ్యులు గాదె రమేష్ గుప్తా కుమారుడు శ్రీనివాస్ గుప్తా వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీనివాస్ గుప్తా గాయత్రి, బాన్సువాడ పట్టణ కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మండపం ( రెడ్డి సంఘం ) లో బుడిమి వాస్తవ్యులు, పోచారం సమీప బంధువులు నల్లవడ్ల తిరుమల్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు బిందు మహేష్ రెడ్డి ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొని నూత నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com